ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
16
శనివారం 31 మార్చి 2018
ఆంధ్రజ్యోతి Sat, 31 March 2018
epaper.andhrajyothy.com//c/27487716

## నిర్మాణ రంగంలో

# సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు అపార అవకాశాలు




**జేఎన్టీయూకే:** సివిల్ఇంజనీరింగ్ పూర్తిచేసిన విద్యార్థులకు నిర్మాణ రంగంతోపాటు ప్రభుత్వ రంగంలోను అపారమైన ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయని జేఎన్టీయూకే ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ డైరెక్టర్, చీఫ్ ఇంజనీర్, సివిల్ విభాగ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ వి.రవీం ద్ర తెలిపారు. ఈ కోర్సుకు సంబంధించి అవకాశాలపై ఆయన మాటల్లో..

### అధ్యాపక వృత్తిలో చేరాలనుకుంటే పీజీ చేయాలి



ఇంటర్మీడియట్ ఎంపీసీతో పాసైన విద్యార్థులు ఎంసెట్‌లో వచ్చిన ర్యాంకుద్వారా నాలుగేళ్ల వ్యవధిగల బీటెక్ సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో చేరతారు. యూసీఈకేలో దీనికి సంబంధించి 50సీట్లు ఉంటాయి. ఈ కోర్సు పూర్తిచేసిన తర్వాత ఎంటెక్‌లో చేరతారు. దీనిలో మూడు ప్రత్యేక కోర్సులు ఉంటాయి. స్ట్రక్చరల్ ఇంజనీరింగ్, జియోటెక్నికల్ ఇంజనీరింగ్, వాటర్ రిసోర్స్ ఇంజనీరింగ్ వంటి స్పెషలైజేషన్స్ ఉంటాయి. ఎంటెక్‌లో ఒక్కో కళాశాలలో 18సీట్లు ఉంటాయి. వాటిని గేట్, పీజీఈసెట్ ద్వారా భర్తీచేస్తారు. భర్తీకాని సీట్లు ఏమైనా ఉంటే వాటిని స్పాన్సర్డ్ కోటాలో భర్తీచేస్తారు. అధ్యాపక వృత్తిలో చేరాలనుకునే విద్యార్థులు మాత్రం పీజీ తప్పనిసరిగా చేయాలి. సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు క్యాడ్, టోటల్‌స్టేషన్ సర్వేయింగ్, కంప్యూటర్ ఎయిడెడ్ డిజైన్, ప్రాజెక్టు మేనేజ్‌మెంట్, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్‌పై అవగాహన పెంపొందించుకోవాలి. దీనివల్ల ఏపీజెన్‌కో, ట్రాన్స్‌కో, నిర్మాణరంగంలో ఎక్కువ ఉద్యోగాలు లభిస్తాయి. సివిల్ పూర్తిచేసిన విద్యార్థులకు ఉద్యోగంలో చేరిన మొదట్లో తక్కువ వేతనం ఉన్నప్పటికీ అనుభవం పెరిగేకొద్దీ అవకాశాలతోపాటు అధిక వేతనాలు కూడా లభించే అవకాశం ఉంది.

**-వర్సిటీ డైరెక్టర్, చీఫ్ ఇంజనీర్, సివిల్ ప్రొఫెసర్ డాక్టర్ రవీంద్ర, జేఎన్టీయూకే**